నమస్తే తెలంగాణ

జోగులాంబ గద్వాల వనపర్తి

5 | మహబూబ్‌నగర్, ఆదివారం 21 జనవరి 2024 | JOGULAMBA GADWAL WANAPARTHY

సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి దామోదర రాజనర్సింహ, చిత్రంలో మంత్రి జూపల్లి, ఎమ్మెల్యేలు

జిల్లా సర్వతోముఖాభివృద్ధికి..

పాటుపడుదాం

- విద్య, వైద్యం, సాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించాలి
- బెల్ట్ షాపుల తొలగింపునకు చర్యలుతీ సుకోవాలి
- వైద్య, ఆరోగ్యశాఖ, ఉమ్మడి జిల్లాఇ న్‌చార్జి మంత్రి దామోదరరా జనర్సింహ

నాగర్‌కర్నూల్, జనవరి 20 : నాగర్‌కర్నూల్ జిల్లాలో విద్య, వైద్యంతోపాటు ఇరిగేషన్, పరిశ్ర మలు, ఉపాధి అంశాలపై ప్రత్యేక దృష్టిసారించి అన్నివిధాలుగా అభివృద్ధికి పాటుపడాల్సిన అవస రమున్నదని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశా ఖల మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శనివారం ఆబ్కారీ, సాంస్కృతిక, పర్యాటకశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి నాగర్‌కర్నూల్ జిల్లా ఐడీవోసీ ప్రజావాణి హాల్‌లో ఆయా ప్రభుత్వ శాఖల పనితీరు, సమస్యలపై సమీక్ష నిర్వ హించారు. ప్రజాపాలన వివరాలను అడిగి తెలు సుకున్నారు. అభయహస్తం పథకంలో 20 మండ లాల్లోని 461 గ్రామ పంచాయతీలు, మున్సిపాలి టీల నుంచి 3,41,258 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. అన్ని దరఖాస్తులను ఆన్ లైన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. అనం తరం ఇరిగేషన్‌పై సమీక్షించారు. మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 4.51లక్షల ఎకరా లకు సాగునీరు ఇవ్వాల్సి ఉండగా.. నిధుల కొరత, భూ సేకరణ సమస్యల కారణంగా కేవలం 2.38ల క్షల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందిస్తు న్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. పూర్తిస్థాయిలో సాగునీరు ఇవ్వడానికి మరో రూ.387కోట్ల నిధులు అవసరం ఉన్నదని, అందులో రూ.350 కోట్లు భూసేకరణకు చెల్లిం చాల్సి ఉందన్నారు. ముఖ్యమంత్రితో మాట్లాడి నిధుల విడుదలకు కృషి చేస్తానన్నారు. జిల్లాలోని అసైన్డ్, దేవాదాయ శాఖ భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి గత పదేండ్లలో రిజిస్ట్రేషన్ అయిన అసైన్డ్ భూమి వివరాలు తెలుసుకొని నిబంధనలకు విరు ద్ధంగా రిజిస్ట్రేషన్ చేసిన వారికి నోటీసులు జారీ చేయాలని సూచించారు. నిరుపేదల గృహ నిర్మా ణాలకు గానూ ప్రతి గ్రామంలో భూమి కేటాయిం చాలని చెప్పారు. విద్యాశాఖపై డీఈవో గోవిందరా జులు వివరిస్తూ జిల్లాలో 3,730 మంది ఉపాధ్యా యులకు గానూ 530 ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీ ఉన్నాయని చెప్పారు. 59 పాఠశాలలు విద్యా ర్థులు లేక మూతపడ్డాయని మంత్రి దృష్టికి తెచ్చారు. విద్యాశాఖకు ప్రాధాన్యత ఇచ్చి మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ గురించి చర్చిస్తూ గిరిజనులు, చెంచులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ స్పందిస్తూ ట్రామా కేర్ సెం టర్ నాగర్‌కర్నూల్‌లో ఉందన్నా రు. సిబ్బంది, నిధులు లేక ఉపయో గంలో లేదన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లా డుతూ అచ్చంపేటలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా ఏరియా దవాఖానకు తగిన సిబ్బంది, నిధులు మంజూరు చేయాలని చెప్పారు. ఇందుకు మంత్రి సాను కూలంగా స్పందించారు. అనంతరం ఎక్సైజ్ శాఖపై చర్చించారు. బెల్ట్ షాపు లను గుర్తించి పూర్తిగా తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గంజాయితో యువత పెడదారి పడుతున్నదని, పూర్తిస్థా యిలో కట్టడికి చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి అవగా హన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్‌కు సూచిం చారు. సమావేశంలో ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోద ర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రాజేశ్‌రెడ్డి, నారాయణరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బడుల్లో..

ఎన్నికల గంట

29న పాఠశాలల యాజమాన్య కమిటీ ఎన్నికలు

- షెడ్యూల్ విడుదల చేసిన విద్యాశాఖ
- చేతులెత్తే విధానంలో నిర్వహణ
- జాబితాను సిద్ధం చేస్తున్న హెచ్‌ఎంలు
- భాగం కానున్న తల్లిదండ్రులు
- పాఠశాల విద్యపై ప్రజా పర్యవేక్షణ

ప్రభుత్వ పాఠశాలల్లో పర్యవేక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. ఇందులో భాగంగా పాఠశాలల యాజ మాన్య కమిటీల నియామకానికి ఆదేశాలు జారీ చేసింది. ప్రతి పాఠశాలలో ఈ కమిటీలు ఏర్పాటు కానున్నాయి. ప్రభుత్వం పేదల కోసం ప్రభుత్వ పాఠశాలలకు అనేక సదు పాయాలు కల్పిస్తున్నది. అధికారుల అజమాయిషీ కూడా నిర్వహిస్తోంది. అయినా ప్రజలను భాగం చేసేందుకు నిర్ణ యించింది. ఇందులో భాగంగా పాఠశాల యాజమాన్య కమిటీలను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించింది. దీని కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో నెలాఖరు లోగా ప్రతి పాఠశాలకు యాజమాన్య కమిటీల రూపంలో ప్రజలు భాగం కానున్నారు. చివరగా గత 2019లో పాఠశాల యాజమాన్య కమిటీల ఎన్నిక లు జరిగాయి. అయితే కరోనా కారణంగా అప్పటి నుంచి నూతన కమిటీల ఏర్పాటు జరగలేదు. ఈ స్థానంలో ఆయా కమిటీల కాలపరిమితిని పొడిగిస్తూ రావడం జరిగింది. ఎట్టకేలకు ప్రస్తుత ప్రభుత్వం యాజమాన్య కమి టీల నిర్వహణకు సిద్ధం కావడంతో గ్రామాలు, పట్టణాల్లోని పాఠశా లల్లో ఎస్‌ఎంసీ ఎన్నికలు జరగ నున్నాయి. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు క న్వీనర్‌గా వ్యవహరించ నున్నారు. ఇం దు కోసం తల్లిదం డ్రుల జా బి తాను హెచ్‌ఎంలు రూపొందిస్తున్నారు. కమిటీ ఎన్నికైన తర్వాత ప్రతి రెండు నెలలకోసారి పాఠశాలలో సమావే శాలు నిర్వహించాల్సి ఉంటుంది. పాఠశాలల పనితీరు, నిధులకు సంబంధించిన ఖర్చులను పరిశీలించనున్నారు. పాఠశాల వార్షిక ఆదాయం, ఖర్చుల వివరాలను రూపొం దించి క్రమం తప్పకుండా ఆడిట్ నిర్వహించాల్సి ఉంటుంది. పాఠశాలల్లో అడ్మిషన్ పొందిన పిల్లలు నిత్యం బడికి వచ్చేలా పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది.

ఎన్నికల విధానం

పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల్లో తరగ తుల మేరకు కమిటీల నియామకం ఉం టుంది. ఈ ఎన్నికల్లో ఒకటి నుంచి 8వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు అవకాశం కల్పించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కన్వీనర్లుగా ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికల సమయంలో 50శాతం మంది విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కావాల్సి ఉంటుంది. అంతకంటే తక్కువ మంది హాజరైతే ఓటింగ్ వాయిదా వేయనున్నారు. సభ్యులను ఎన్నుకునే సమయంలో తల్లి లేదా తండ్రికి మాత్రమే ఓటు హక్కు ఉంటుంది. చేతులు ఎత్తే పద్ధతితోపాటు నోటితో చెప్పడం, ఏమైనా సమస్యలు ఏర్పడితే బ్యాలెట్ విధానంలో ఎన్నికలు నిర్వహించను న్నారు. తల్లిదండ్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న సభ్యుల నుంచి చైర్మన్, వైస్ చైర్మన్, తరగతి నుంచి ఎన్నికైన ముగ్గురు తల్లిదండ్రులు(సభ్యులు), ఐదుగురు ఎక్స్ అఫీ షియో సభ్యులు, ఇద్దరు కోఆప్షన్ సభ్యులుగా కొనసాగను న్నారు. ఇందులో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, అంగన్‌వాడీ, ఆరోగ్య కార్యకర్త, మహిళా సమాఖ్య సభ్యురాలికి ప్రాతి నిధ్యం ఉంటుంది. ప్రత్యేక ఆహ్వానితులుగా గ్రామాల్లో సర్పంచులు, మున్సిపాల్టీల్లో చైర్మన్లు ఉంటారు. కాగా చైర్మన్, వైస్ చైర్మన్లు ఇద్దరిలో ఒకరు తప్పనిసరిగా మహిళ అయి ఉండాలి. సభ్యుల కాల పరిమితి రెండేళ్లు ఉంటుంది. సభ్యుడిగా కొనసాగుతున్న తల్లిదండ్రుల కుమారుడు, కుమార్తె పాఠశాల నుంచి వెళ్లిపోతే పదవీ కాలం అప్పటి తోనే ముగియనున్నది. కమిటీల ఎన్నికలకుగానూ నోటిఫి కేషన్ శనివారం విడుదలైంది. దీని ప్రకారం రూపొందిం చిన మేరకు ఈనెల 22, 23వ తేదీల్లో తల్లిదండ్రుల జాబి తాపై అభ్యంతరాలను స్వీకరించి, పరిష్కరిస్తారు. 24న ఉదయం 11 గంటలకు తల్లిదండ్రుల తుది జాబితా ప్రక టించి, ప్రదర్శిస్తారు. ఇక 29న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎన్నికలు నిర్వహించి గెలు పొందిన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలను పూర్తి చేసి కొత్త కమిటీని ప్రకటిస్తారు. అనంతరం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నూతన విద్యా కమిటీ తొలి సమావేశం నిర్వహిస్తారు. ఇలా పాఠశాలల్లో యాజమాన్య కమిటీల ఎన్నికను నిర్వహించనున్నారు. ఉమ్మడి జిల్లా లోని మహబూబ్‌నగర్‌లో 859 పాఠశాలలు, నాగర్‌కర్నూ ల్‌లో 848 పాఠశాలలు, జోగుళాంబ గద్వాలలో 475 పాఠ శాలలు, నారాయణపేటలో 511 పాఠశాలలు, వనపర్తిలో 508 పాఠశాలల్లో ఈ ఎన్నికలు నిర్వహించేందుకు విద్యా శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

విద్యా కమిటీల విధులు

విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌తోపాటు ఇతర సభ్యులు అందరూ కలిసి బడిలో పిల్లల పేర్ల నమోదు, హాజరు, పరిసరాల పరిశుభ్రత, మౌలిక సదుపాయాల కల్పన, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందజేత, గ్రంథాలయ, ఆట స్థలాల ఏర్పాటు, నిర్వ హణ, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల ప్రగతిని సమీక్షించాల్సి ఉంటుంది. పాఠశా లల్లో సదుపాయాల కల్పన, అభివృద్ధికి విరాళాలను దాతల నుంచి సేకరించి అభి వృద్ధికి తోడ్పడనున్నారు. 'పడే భారత్-బడే భారత్' పథకంలో భాగంగా ప్రాథ మిక తరగతుల బాలబాలికలకు భాషా నైపుణ్యాలు, గణిత శాస్త్రాల కార్యక్రమాలపై అవగాహనతో చదవడం, రాయడం, లెక్క లపై ఆసక్తి కల్పిస్తూ నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించనున్నారు. ఇలా బడుల బాగుకోసం కమిటీలు బాధ్యతగా పనిచేయాల్సి ఉంటుంది.

సభ్యత్వం ఇలా..

కమిటీల నిర్వహణలో రిజర్వేషన్లు అమలు చేయను న్నారు. 1-5వ తరగతి వరకు 15 మంది సభ్యులు ఉండ నుండగా 10 మంది మహిళలు, 5 మంది పురుషులు ఉండాలి. ప్రతి ముగ్గురిలో జనరల్-1, ఎస్సీ, ఎస్టీ-1, బీసీ, మైనార్టీ-1. 1-7వ తరగతి వరకు 21 మంది సభ్యులు ఉంటే మహిళలు 14 మంది, పురుషులు ఏడు గురు ఉంటారు. 1-8వ తరగతి వరకు 24 మంది ఉంటే.. 16 మంది మహిళలు, 8 మంది పురుషులు. 6-8వ తరగతి వరకు 9 మందికిగానూ ఆరుగురు మహిళ లు, ముగ్గురు పురుషులు ఉండేలా హెచ్‌ఎంలు చూడాలి.

ప్రభుత్వ బడుల్లో ఎన్నికల గంట మోగనున్నది. పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. 29న ఎన్నికలు నిర్వహించేందుకు శనివారం విద్యాశాఖ షెడ్యూల్ విడుదల చేసింది. చేతులెత్తే విధానంలో నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. దీంతో స్కూళ్లల్లో తల్లిదండ్రులు భాగం కానుండడంతో సర్కారు విద్యపై పర్యవేక్షణ మరింత పెరగనున్నది. హెచ్‌ఎంల ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. వారంతా జాబితాలు సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 3వేలకుపైగా గవర్నమెంట్ పాఠశాలల్లో ఎస్‌ఎంసీ సందడి నెలకొన్నది.

– నాగర్‌కర్నూల్ (నమస్తే తెలంగాణ) /వనపర్తి టౌన్, జనవరి 20

29న ఎన్నికలు

ప్రభుత్వ నిర్ణయంతో విద్యాశాఖ ఆదేశానుసారం పాఠశాల యాజమాన్య కమిటీల ఎన్నికలకు చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థుల తల్లిదండ్రుల జాబితాను తయారు చేస్తున్నాం. 29న యాజమాన్య కమిటీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నాం.

- పర్వత్‌రెడ్డి, హెచ్‌ఎం, నాగర్‌కర్నూల్ జిల్లా

మెడికల్ విద్యార్థులకు ఇబ్బందులు రానీయొద్దు..

నాగర్‌కర్నూల్ మెడికల్ కళాశాలలో విద్యార్థులకు వచ్చే అకాడమిక్ నాటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని వైద్య, ఆరోగ్యశాఖ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజన ర్సింహ ఆదేశించారు. శనివారం జిల్లా లోని మెడికల్ కళాశాలను రాష్ట్ర ఆబ్కారీ, సాంస్కృతిక పర్యాటకశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి, వంశీకృష్ణ, నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, కలెక్టర్ ఉదయ్ కుమార్‌తో కలిసి మంత్రి ఆకస్మికంగా సందర్శించారు. నిర్మాణంలో ఉన్న వైద్య కళాశాల భవనాన్ని పరిశీలించి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం కళాశాలలో ఉన్న మౌలిక వస తులు, అవసరమైన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెడి కల్ కళాశాల విద్యార్థులతో ముచ్చటిం చారు. అంతకుముందు జిల్లా దవాఖా నను సందర్శించి మౌలిక సదుపాయాలు, రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, భోజనం, పారిశుధ్య పనులను పరిశీలిం చారు. ఐసీయూ యూ నిట్, చిన్నపిల్లలు, జనరల్ వార్డులను పరిశీలించారు. రోగు లతో మాట్లాడి అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ట్రామా యూనిట్‌కు అవసరమైన సిబ్బంది, నిధు లపై కార్యాచరణ చేపడతామని తెలిపారు. దవాఖానలో నూతన సాంకేతిక పరిక రాలు ఉన్నాయని, నైపుణ్యం కలిగిన సిబ్బంది కొరత వల్ల అధునాతన వైద్యం అందడం లేదని కలెక్టర్ ఉదయ్‌కుమార్ మంత్రి దృష్టికి తెచ్చారు. స్పందించిన మంత్రి త్వరలోనే తగిన చర్యలు తీసుకుం టామని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి, అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, మెడికల్ కళాశాల ప్రిన్సి పాల్ రమాదేవి, జిల్లా అదనపు వైద్య ఆరో గ్యశాఖాధికారి వెంకటదాసు తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్ కాలేజీ మంజూరుకు కృషి చేస్తా..

బస్తీదవాఖాన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ, చిత్రంలో అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

- వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- అచ్చంపేటలో బస్తీ దవాఖాన ప్రారంభం
- రంగాపూర్ నిరంజన్‌షావలీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

అచ్చంపేట, జనవరి 20 : అచ్చంపేట ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేం దుకు కావాల్సిన వసతులు, సిబ్బందిని నియ మిస్తామని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కలిసి అచ్చంపేటలోని వందప డకల ప్రభుత్వ దవాఖానను సందర్శించారు. ఏరియా దవాఖానలో ఎమర్జెన్సీ వార్డు, క్యాజువాలిటీ, డయాలసిస్ వార్డులను పరిశీ లించారు. ఐసీయూ, వెల్ఫార్‌లో పీహెచ్‌సీ ఏర్పాటు, సిబ్బంది తదితర సమస్యలు పరి ష్కరిస్తామన్నారు. అచ్చంపేటలో నర్సింగ్ కాలేజీ మంజూరు అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని మంత్రి పేర్కొన్నారు. వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు దృష్టిసారించామ న్నారు. అచ్చంపేటలో పరిశ్రమ ఏర్పాటు కో సం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అ నంతరం పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీ లో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మంజూరై రూ.143లక్షలతో నూతనంగా నిర్మించనున్న బస్తీదవాఖాన భవన నిర్మాణానికి శంకుస్థా పన చేశారు. అంతకుముందు అచ్చంపేట అంబేద్కర్ ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వెళ్లారు. రంగాపూర్ నిరంజ న్‌షావలీ దర్గాలో మంత్రి ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్, సూపరింటెండెంట్ ప్రభు, మున్సిపల్ చైర్మన్ నర్సింహ్మగౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీహ రిరాజు తదితరులు పాల్గొన్నారు.

సంగంబండకు రూ.26కోట్లు

- నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- కృతజ్ఞతలు తెలిపిన మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి

మక్తల్, జనవరి 20 : మండలంలోని సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద వివిధ పనులకు రూ.26కోట్లు రాష్ట్ర ప్ర భుత్వం మంజూరు చేసినట్లు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శనివారం ప్రకట నలో పేర్కొన్నారు. రాజీవ్ భీమా ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద ఎడమ కాల్వ బ్లాస్టింగ్ పనులు అసంపూర్తిగా మిగిలి పోయాయని నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని కలిసి వివరించామ న్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం రూ.15కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే సంగంబండ గ్రామ నిర్వాసితులకు చెల్లించాల్సిన పరిహారానికి సంబంధించి రూ.11కోట్లు ప్రభుత్వం విడుదల చేసింద న్నారు. త్వరలోనే బాధితులకు చెక్కులను అందిస్తామన్నారు. దీంతోపాటు మాగనూర్ మండలంలోని ఉజ్జెల్లి ముంపు గ్రామానికి సంబంధించి నిర్వాసితులకు పెండింగ్‌లో ఉన్న నష్ట పరిహారం అందించేందుకు కృషి చేస్తానన్నారు. సంగంబండ బ్యాలెన్సింగ్ రిజ ర్వాయర్ కింద ఎడమ కాల్వ పనులను వేగ వంతంగా పూర్తి చేయించి వచ్చే వానకాలం నుంచి రైతులకు సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే వివరించారు.

వైభవంగా వేంకటేశుడి కల్యాణం

- పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే విజయుడు
- భారీగా తరలివచ్చిన భక్తులు

ఇటిక్యాల, జనవరి 20 : మండలంలోని పెద్దదిన్నెలో వెలిసిన లక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగు తున్నాయి. వేడుకల్లో భాగంగా శనివారం స్వామివారి కల్యాణ వేడుకలను కనుల పండువగా నిర్వహించారు. ఎమ్మెల్యే విజ యుడు స్వామివారికి పట్టువస్త్రాలను సమ ర్పించారు. అనంతరం వేదపండితులు స్వా మివారి కల్యాణాన్ని నిర్వహించారు. వేడుక లను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. స్వామి సన్నిధిలో భజన పోటీలను నిర్వహిం చినట్లు ఆలయ ధర్మకర్త జయసింహ తెలి పారు. 22న పెద్దతేరు (రథోత్సవం) నిర్వ హించనున్నారు.

స్వామివారికిప ట్టువస్త్రాలనుతీ సుకొస్తున్నఅల ంపూర్ ఎమ్మెల్యే విజయుడు

రాములోరి దర్శనానికి స్పెషల్ రైళ్లు

పెద్దపల్లి, జనవరి 20 (నమస్తే తెలంగాణ): అయోధ్య శ్రీ రాముల వారి ఆలయ ప్రా రంభం, విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవం ఈ నెల 22న జరుగనుండగా, రైల్వే శాఖ తె లంగాణ నుంచి ప్రత్యేక రైళ్లను నడపనున్నది. ఈ నెల 29 నుంచి మార్చి 3వ తేదీ వరకు అ యోధ్య ధాం రైల్వే జంక్షన్‌కి సికింద్రాబాద్, ఖాజీపేట, జాల్నా నుంచి ఆస్థా స్పెషల్ సర్వీ సులు నడపాలని నిర్ణయించింది.

సికింద్రాబాద్ జంక్షన్ పరిధిలో..

సికింద్రాబాద్ జంక్షన్ నుంచి అయోధ్య ధాం జంక్షన్‌కు రైలు నంబర్ (07221)ను న డుపనున్నారు. ఇది ఈ నెల 29వ నుంచి ఫిబ్ర వరి 29వ తేదీ మధ్య వారంలో మూడ్రోజుల (మొత్తం 16ట్రిప్‌లు) పాటు నడుస్తుంది. ఇది జనవరి 29, 31, ఫిబ్రవరి 2, 5, 7, 9, 11, 13, 15, 17, 19, 21, 23, 25, 27, 29 తేదీల్లో సాయంత్రం 4:45 గంటలకు సికిం ద్రాబాద్ జంక్షన్ నుంచి బయలుదేరుతుంది. మార్గమధ్యంలో కాజీపేట జంక్షన్‌కి సాయం త్రం 6:20 గంటలకు, పెద్దపల్లి జంక్షన్‌కి రాత్రి 7:38కు, రామగుండానికి రాత్రి 8 గంటలకు వెళ్తూ రెండ్రోజుల ప్రయాణం తర్వాత ఉద యం 3:30 గంటలకు అయోధ్యకు చేరుకుం టుంది. తిరిగి అయోధ్య నుంచి సికింద్రాబాద్ జంక్షన్ వరకు రైలు నంబర్ (07222) ఫిబ్ర వరి 1, 3, 5, 8, 10, 12, 14, 16, 18, 20, 22, 24, 26, 28 తేదీల్లో, మార్చి 1, 3 తేదీల్లో నడుస్తుంది. ఇది అయోధ్య నుంచి మధ్యాహ్నం 2:20 గంటలకు బయలు దేరి మరుసటి రోజు రాత్రి 10:30 గంటలకు సికిం ద్రాబాద్ జంక్షన్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో రామగుండానికి సాయంత్రం 06:30, పెద్దపల్లి జంక్షన్‌కి 7కు, కాజీపేట జంక్షన్‌కి 8:08 గంటలకు చేరుతుంది.

కాజీపేట జంక్షన్ పరిధిలో..

కాజీపేట నుంచి అయోధ్య ధాం జంక్షన్ రైల్వే స్టేషన్‌కు రైలు నంబర్ (07223) ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు వారంలో మూడ్రోజుల (మొత్తం 15ట్రిప్‌లు) నడుస్తుంది. జనవరి 30, ఫిబ్రవరి 1, 3, 6, 8, 10, 12, 14, 16, 18, 20, 22, 24, 26, 28 తేదీల్లో ఖాజీపేట జంక్షన్ నుంచి సా యంత్రం 06:20 గంటలకు బయలుదేరు తుంది. పెద్దపల్లి జంక్షన్‌కు రాత్రి 7:38కు, రామగుండానికి 8 గంటలకు చేరుకుంటుంది. రెండ్రోజుల ప్రయాణం తర్వాత ఉదయం 3:35 గంటలకు అయోధ్య జంక్షన్ చే రుకుంటుంది. ఇక అయోధ్య జంక్షన్ నుంచి కాజీపేట జంక్షన్‌కు రైలు నంబర్ (07224) ఫిబ్రవరి 2, 4, 6, 9, 11, 13, 15, 17, 19, 21, 23, 25, 27, 29 తేదీల్లో, మార్చి 2న (మొత్తం15 ట్రిప్‌లు) నడుస్తాయి. ఇది అయో ధ్య నుంచి మధ్యాహ్నం 2:20 గంటలకు బ యలు దేరి మరుసటి రోజు రాత్రి 9 గంటలకు కాజీపేట జంక్షన్ చేరుకుంటుంది.

జాల్నా నుంచి..

జాల్నా నుంచి అయోధ్య ధాం జంక్షన్‌కు (వయా పర్భని-పూర్ణా-నాందేడ్-నిజామా బాద్-కరీంనగర్-పెద్దపల్లి-బల్లార్షా మీదుగా) రైలు నంబర్ (07649) ఫిబ్రవరి 4న నడు స్తుంది. ఉదయం 09:30 గంటలకు జాల్నా రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరి బాసరకు మ ధ్యాహ్నం 3:15 గంటలకు, నిజామాబాద్‌కు సాయంత్రం 4కు, కోరుట్లకు 5:18కు, లిం గంపేట్ జగిత్యాలకు 5:50కు, కరీంనగర్ రై ల్వేస్టేషన్‌కి 6:45కు, పెద్దపల్లి జంక్షన్‌కి 7: 35కు, రామగుండానికి 8గంటలకు చేరుకొని 6న ఉదయం 3:35 గంటలకు అయోధ్య చేరుకోనున్నది. ఇక అయోధ్య ధాం జంక్షన్ నుంచి జాల్నా వరకు రైలు నంబర్ (07650) ఫిబ్రవరి 6న నడుస్తుంది. అక్కడ మధ్యాహ్నం 2:20కు బయలుదేరి మరుసటి రోజు శుక్ర వారం ఉదయం 6గంటలకు జాల్నా స్టేషన్ చేరుకుంటుంది. మార్గమధ్యంలో రామ గుం డానికి సాయంత్రం 7:25, పెద్దపల్లి జంక్షన్‌కి 7:55కు, కరీంనగర్‌కు రాత్రి 8:35కు, లింగంపేట్ జగిత్యాలకు రాత్రి 9:20కు, కోరుట్లకు రాత్రి 9:50కు, నిజామాబాద్ జంక్షన్‌కి రాత్రి 11:10కు, బాసర రైల్వే స్టేషన్‌కు 11:53 గంటలకు చేరుకుంటుంది.

విషాదం మిగిల్చిన విందు

- జన్మదిన వేడుకలకు వెళ్లి వస్తుండగా డివైడర్‌ను ఢీకొట్టిన కారు
- ముగ్గురు మృతి, మరో ఇద్దరికి గాయాలు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి దంపతులు
- మృతుల కుటుంబాల్లో మిన్నంటిన రోదనలు

గద్వాల అర్బన్, జనవరి 20 : విందు కోసం వెళ్లి వస్తుండగా చోటుచేసుకున్న ప్రమా దంలో ముగ్గురు అక్కికక్కడే మృతిచెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన గద్వాల జిల్లా కేంద్రంలో చోటుచేసుకున్నది. పోలీ సులు, స్థానికుల కథనం ప్రకారం.. జిల్లా కేంద్రానికి చెందిన నరేశ్, పవన్‌కుమార్, ఆంజనేయులు, గోవర్ధన్, నవీన్, మహబూబ్ ఓ ప్రైవేట్ దవాఖానలో పని చేస్తున్నారు. శుక్ర వారం సంబంధిత దవాఖాన వైద్యుడు తన కూతురు జన్మదిన వేడుకలు నిర్వహించగా, వీరు వెళ్లారు. వేడుకల అనంతరం విందు ఏర్పాటు చేసుకొని జల్సా చేశారు. అనంతరం అర్ధరాత్రి సమయంలో వైద్యుడి కారును అనుమతి లేకుండా తీసుకొని గద్వాల నుంచి ఎర్రవల్లి వెళ్తున్న క్రమంలో జమ్మిచేడు వద్ద వేగంగా డివైడర్‌ను ఢీకొట్టడంతో నుజ్జునుజ్జు

ప్రమాదంలో దెబ్బతిన్న కారు

య్యింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న నరేశ్(23), పవన్‌కుమార్(28), ఆంజనే యులు(50) అక్కడికక్కడే మృతిచెందగా, నవీన్, మహబూబ్‌లకు గాయాలయ్యాయి. మరో వ్యక్తి గోవర్ధన్‌కు ఎలాంటి గాయాలు కాలేదు. గమనించిన స్థానికులు చికిత్స కోసం పట్టణంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలిం చారు. బాధిత కుటుంబ సభ్యులు మృతదే హాలను చూసి బోరున విలపించారు. ప్రమాద విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, బండ్ల జ్యోతి దంప తులు, డీఎస్ప